కథ

# కొత్తగాలి

జ్యేష్ఠ ాసం.

మధ్యాహ్నం ెండున్నరయ్యింది.

అబ్బా! ఎండ నిప్ప లగుండంలా ఉంది!

నడి వేసవిలో మిట్టమ ్యాహ్నపు ఎండ నిప్పులగుండంలా ఉండక చల్లగా మలయానిలంలా ఉంట ందా?

తన ప్రశ్నకి తానే నవ్వుకుంటూ ఁ ట్లోకి అడుగుపెట్టి గొడుగుమూసి వాలుకుర్చీల ూల బడ్డాడు రామచంద్రం. పెరటిలోంచి స్తున్న చల్లగాలికి శరీరం తేలికై కొద్దిసేపటి క్రిత తాను అనుభవించిన ఎండవేడి గుర్తొచ్చి ఇల్లు ల్లని మలయానిలంలా తోచింది. రామ ద్రం స్కూలు మేష్టారు.

భార్య నిమ్మకాయ, ఉప్పు కలిపిన ల్లని మజ్జిగ అందిస్తే దాహార్తిగా త్రాగి గ్లాసు తిరి ఆమె చేతికిచ్చి నవ్వుతూ చెప్పాడు.

''ఏ మాటకామాట చెప్పుకోవాలోయ్! వడదెబ్బ తగిలిన వారికైనా చల్లని నీ చేతి మజ్జిగ ఔషధంలా పనిచేస్తుంది''

మహాలక్ష్మి చిరునవ్వుతో లోపలకెళ్ళింది. వెళ్లిన మరుని మిషం తిరిగి వచ్చి ఆరోజు పోస్టులో వచ్చిన ఉత్తరాలు భర్తకి చ్చింది. రామచంద్రం భార్య మొహంలోకి ాసి వాటిని అందుకుంటూ ఆడిగాడు-'' సారి అన్ని ఉత్తరాలొచ్చాయి. ఎవరు రాశారు?'

''మనవాళ్ళే రాశారుగానీ, ఏమండీ! రొక విషయం గమనించారూ?'' అంది.

''అసలు నువ్వు అన్ని విషయాలూ గ నిస్తావుగానీ శ్రీ మహలక్ష్మి, నన్నెప్పుడైనా నిం చావా!'' చేత్తో కడుపు తడుముకు ూ అన్నాడు రామచంద్రం. ఆమె పూర్తిపేరు మహాలక్ష్మి. మొదటినుండీ భార్యని మహాల అని పిలవడమే అతనికలవాటు. ఒక్కోసారి ( ుగా పూర్తిపేరుతో పిలవడం కూడా పరిపాటి.

''అయ్యో! మీరన్నమాటే బాగుంది. నేనొకటి అడిగితే మీరింకొకటి చెప్తారు. అయి నా తప్పేం వుందని. మీరు బడి నుండి వచ్చే ేళకి వేడిగా వుండవని వంట ఆలస్యంగా దలెట్టాను. వంటంతా సిద్ధమైంది. ఒక్క ట్టిపులుసు మాత్రం ఇంకా మరుగుతోంది. అది మాత్రం ఎంతసేపని. మీరు బట్టలు మార కుని వచ్చేసరికి భోజనం సిద్ధం చేస్తాను'' అంది హాలక్ష్మి. భర్త పరిభాషలో ఒట్టిపులుసు అంట ులు చని చారు అని అర్థం.

''సరిసరి! ఇంతకీ నువ్వు ఏం గ్రహిం ావో చెప్పనేలేదు'' చిరునవ్వుతో ప్రశ్నించాడు ామచంద్రం.

''అవును మరిచాను సుమండీ! ఆ! మన పిల్లలేం చేసినా ఐకమత్యంగా చేస్తారనటానికి ఇంత కంటే నిదర్శనం ఇంకేం కావాలంటారూ'' నాలుగు ఉత్తరాల్ని ఒక్కటిగా చూపించి దీర్ఘం తీసింది మహాలక్ష్మి.

రామచంద్రం కూడా ఒప్పుకున్నట్టుగా నవ్వి తలూపేడు.

కృష్ణ, రవి, సీత, శ్రీలత- రామచంద్రం, శ్రీమహాలక్ష్మి దంపతుల సంతానం. నలుగురికీ మంచి చదువులు నేర్పి, పెళ్ళిళ్ళు చేసి స్థిరపరిచాడు. అల్లుళ్ళు కూడా ఉద్యోగరీత్యా ఉన్నతమైన స్థానాల్లో వున్నారు. కొడుకులు, కూతుళ్ళు తమ తల్లిదండ్రుల్ని ఎంత అభిమానంగా, గౌరవంగా చూసుకుంటారో అల్లుళ్ళు, కోడళ్ళు కూడా అంత ఇదిగా చూసుకోవడం ఆ దంపతుల అదృష్టమనే అంతా అనుకుంటారు. ఎవరు ఏమన్నా, ఏమనుకున్నా తనకున్నది వాళ్ళకు పెట్టటమేకానీ ఏనాడూ వారినుండి చిల్లిగవ్వ ఆశించకుండా, అడగకుండా నిరాడంబరంగా, నిష్కల్మషంగా జీవిస్తున్నారు. రామచంద్రం మేష్టారికి మరో నాలుగేళ్ళ సర్వీసు మిగిలి వుంది. అతనికి తన ఉపాధ్యాయ వృత్తంటే ఎనలేని గౌరవం, మమకారం.

తన కొడుకులు, కూతుళ్ళు రాసిన ఉత్తరాలు చూసి రామచంద్రం మనసు సంతోషంతో ఉరక లేసి వాటిని చదివే కార్యక్రమంలో పడ్డాడు.

అన్ని ఉత్తరాల సారాంశం ఒక్కటే క్లుప్తంగా-'మీరూ, అమ్మా ఈ వేసవి సెలవులకైనా తప్పకుండా మా ఇంటికి రావాలని కోరుతున్నాం. ఇలా మేం ప్రతి సంవత్సరం అడుగుతున్నా మా ఆహ్వానాన్ని మన్నించకుండా ఎప్పటికప్పుడు వాయిదావేస్తూ మేమిద్దరం అక్కడికి రావటం కంటే మీరంతా ఇక్కడికే వస్తే అందరం కలిసినట్టు వుంటుందని మీరనేవారు. కానీ ఈ సంవత్సరం మీ రాకను మరీమరీ కోరుతున్నాం' అని అందరూ కూడబలుక్కొని రాసినట్టు అన్ని ఉత్తరాల్లో నిండైన ఆహ్వానం కనిపించింది.

ఉత్తరాలు చదవటం పూర్తిచేసి ఆలోచనలో పడ్డ భర్తను ప్రశ్నించింది మహాలక్ష్మి.

''ఈరోజుతో మీ పరీక్షలు పూర్తయినట్టేనా?''

''పరీక్షలు నాక్కాదే పిచ్చిమొహమా మా పిల్లకాయలకి'' అన్నాడు రామచంద్రం.

''అవునా! పరీక్షల రోజుల్లో మీ పిల్లకాయల కంటే కూడా ఎక్కువగా మీరే హైరానా పడ్డారెందుకోమరి!'' నవ్వుతూ అంది మహాలక్ష్మి.

''ఓస్ అదా! ఇదంతా చూస్తుంటే ఇప్పుడు నాకర్థమైనదేమిటంటే నాకంటే నువ్వే ఎక్కువగా హైరానా పడ్డావని. గంట గంటకీ బడిగంట మ్రోగినట్టు నాకు నా శిష్యులకి మంచి మంచి ఫలహారాలు పెట్టి, టీలు త్రాగించి ఆడపోలీసులా మాక్కాపలా కాసేవు. అయినా నీ రుణం మా పిల్లకాయలుంచుకోరులే. ఎప్పటిలా ఈ సంవత్సరం కూడా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చి నాకు మంచిపేరు తీసుకొస్తారు. చూస్తూండు!'' అని కుర్చీలోంచి లేచి బట్టలు మార్చుకుని మెత్తని ఖద్దరు పంచె మొలకు చుట్టుకుని తిన్నగా బాత్రూంలోకి నడిచాడు రామచంద్రం.

కొద్దిసేపు హాయిగా చన్నీళ్ళ స్నానంతో సేద తీరి వచ్చి గచ్చుమీద భార్యపక్కనే బాసింపట్టు వేసుక్కూర్చున్నాడు. నేలమీద రెండు అరిటాకులు పరచి భర్తకి భోజనం వడ్డించి తాను కూడా వడ్డించుకుంది మహాలక్ష్మి.

''ఈరోజెందుకో చాలా ఆకలిగా వుందోయ్! అన్నీ నాకు ఇష్టమైన వంటలతో నిండుగా అలంకరించుకుని ఈ అరిటాకు మరింత ఊరించుతుంది'' అని రామచంద్రం కొబ్బరి, మామిడి కలిపి చేసిన పచ్చడితో తొలిముద్ద అన్నం కలిపి కనులకద్దుకుని భగవన్నామస్మరణ చేసి దాన్ని భగవదర్పితం చేసి తర్వాత అన్నంలో తను కలుపుకుని అమృతంలా ఆస్వాదించాడు.

ధనియాలపొడి, కందిపప్పు, మామిడికాయ, కొబ్బరిమామిడి పచ్చడి, పోపుపెట్టిన వంకాయకూర, నెయ్యి, ఒట్టిపులుసు, కమ్మని గడ్డపెరుగుతో మధ్యమధ్య సరస సంభాషణతో మృష్టాన్నభోజనం చేశారు ఆ దంపతులు.

భోజనాలయ్యాక వంటిల్లు సర్దేసి వచ్చి భర్తకు


తాంబూలమిచ్చి తానూ క ర్చుని తాంబూలం వేసుకుంది మహాలక్ష్మి.

''ఏమండీ! ఇంతకీ మన పిల్లల ఉ రా లకి ఏం జవాబివ్వదలిచారు?''

''నీ అభిప్రాయమేమిటో?''

మహాలక్ష్మి ఏదో చెప్పాలనుకుని భర్త మొహంలోకి చూసింది కానీ అ టికే ఆయనొక నిర్ణయాని కొచ్చిన

కుంటున్నాను'' అన్నాడు కానీ అందులో ఏకాభి



కైనా ఇంతటి పుణ్యం దక్కుతుంది అనుకున్నాడు తాంబూలం బాగా నములుతూ.

తాంబూల సేవనం తర్వాత నోట్లో మిగిలిన పిప్పి బయట ఊసేసి నోరు కడుక్కుని పెరట్లోకి నడిచి వేపచెట్టు క్రింద మడతమంచం వాల్చుకుని మేను వాల్చి

ట్టుగా గ్రహించి చెప్పాలా వద్దా అని ఆలోచించింది. కానీ భర్తతో నడిచే ప్రతి అ గు, భర్త ప్రతి ఆలోచన తనకెంతో నచ్చుతాయి. ఆయనేం చేసినా ఆనందమే తనకు. అలాగని త ఆనందానికి ఆయన ఏనాడూ అడ్డుచెప్పలేదు. తన మనసుకి విరుద్ధంగా ఏ పనీ చేయలేదు. ఎప్ డూ తన మనసులో ఏముందో ఇట్టే గ్రహిస్తారు. ని ఆలోచించి ''ఇందులో ప్రత్యేకంగా నా అ ప్రాయమేముంది, మీరేం చేసినా, ఏమాలోచిం నా నన్ను మీ దృష్టిలోనే ఉంచుకుంటారుగా'' అంది సంతృప్తి నిండిన స్వరంతో.

దాంతో రామచంద్రం ఛాతీ గాలి ఊదకుండానే రబ్బరు బుడగలా ఉబ్బింది. ర్యమీద ప్రేమ పొంగింది. తన మనసులో మనంతా కళ్ళలో రంగరించి ''శ్రీమహాలక్ష్మీ! ప్పటిలాగ అందర్నీ ఇక్కడికే వచ్చేయమని రాసే ం అను

ప్రాయం లేదు ఏమాత్రం.

''తప్పకుండా అలాగే రాయండి. పిల్లల పరీక్షలైపోయిన వెంటనే బయలుదేరి వచ్చేయమని మరీమరీ చెప్పండి. నేనీలోగా నాలుగు రకాల పిండివంటలు చేసి వుంచుతాను. అలాగే మన కృష్ణ జున్ను అంటే చెవికోసుకుంటాడు. వాడున్నన్ని రోజులు జున్నుపాలు పోయడానికి ఎవర్నైనా పురమాయించండి'' అని అప్పుడే వాళ్ళంతా వచ్చేసినంత హడావిడి పడిపోయింది మహాలక్ష్మి.

రామచంద్రం భార్యవైపు చూశాడు. ఎప్పటి ప్రసన్న వదనమే కనిపించింది. ప్రొద్దుటే లేచి తన మహాలక్ష్మి మొహం చూస్తే ఎంతటి పాపాత్ముల

అనపర్తి సీతారాము

చల్లగా ఒక కునుకు తీద్దామనుకున్నాడు. కానీ నిద్ర అతని దరిచేరనంటోంది. ఎప్పుడూ అలా మేనువాల్చగానే చల్లగాలికి నిద్రముంచుకొచ్చేది. ఈ రోజేమిటీ చాలా చిత్రంగా ఉంది? అనుకుంటూ అటు ఇటూ ఇబ్బందిగా పొర్లాడు రామచంద్రం.

మనసులో అంతర్లీనంగా చెలరేగుతున్న సంఘర్షణ ఒక కొత్తకోణంలో అతన్ని ఆలోచింపజేస్తోంది.

'పండుగలకు, వేసవి సెలవులకు ఏనాడూ తామెవరింటికి వెళ్ళలేదు. పిల్లలు పెరిగి పెళ్ళిళ్ళయ్యేవరకూ వాళ్ళ తోటిదే లోకంగా గడిపాం. వాళ్ళ పెళ్ళిళ్లయిన ఆనాటి నుండి ఈనాటి వరకూ అల్లుళ్ళు, కూతుళ్ళు, కోడళ్ళు, కొడుకులు, మనవరాండ్రతో ప్రతి పండుగకి ఇంటికి కొత్తకళ, చైతన్యం వస్తాయి. వాళ్ళున్న ఆ నాలుగు

రోజులు నాలుగు క్షణాలుగా గడిచిపో యి. వాళ్ళు బయలుదేరి వెళ్ళే ముందు భా కళ్ళ నీళ్లు పెట్టుకుంటుంది. అప్పుడే ఆమె చే లమీ దుగా అందరికీ తలొక బహుమతినిచ్చి ప టం తన ఆనవాయితీ! కానీ వాళ్ళెళ్లిన మ క్షణం ఇల్లు తీగతెగిన వీణలా మూగబోతుంది.

మళ్లీ వాళ్ళ రాకకై ఎదురుచూస్తూ సం గలు తొందరగా రావాలని కేలండర్లకు మొరపె కోవ టమే తప్ప భార్యని ఊరుదాటించి తీ కెళ్లిన దాఖలాల్లేవు ఇన్నాళ్ళ తమ దాంపత్యం . ఆ ఆలోచన తనకి లేకపోయినా మహాలక్ష్మి డా అక్కడకీ, ఇక్కడకీ తీసుకెళ్ళమని అ గలేదె న్నడూ. ఎప్పుడైనా పిల్లల బారసాలకి, బర్త్‌డే ఫంక్షన్‌లకి వెళ్లినా, బయలుదేరి వెంటనే ప్పేయ టమేకానీ ఎక్కడా పట్టుమని రెండు జులు కూడా ఉండలేదేమో. చీరలు, నగలు త కొని స్తేనే కట్టుకుంది కానీ ఫలానాది కావాల తనెప్పుడూ కోరలేదు.

కనీసం వేసవి సెలవులకైనా భార్యతో కలిసి నాలుగు ఊర్లూ తిరిగి వద్దామనుకుంటే పెరటి తోట ఒక ప్రశ్నగా కళ్ళ ముందు నిల ్తుంది. నెల, రెండు నెలలు తాము ఊర్లో కపోతే ప్రాణంగా చూసుకుంటున్న పెరటితోట నీరు అందక కళతప్పి వాడిపోతుంది. అం వలన దూరప్రాంతాలకు ఎక్కడికీ వెళ్ళకుండా ంటిప ట్టునే ఉంటూ ఎప్పుడైనా ఊర్లో ఉన్న స్నే తులి ళ్ళకే వెళ్ళటం జరుగుతోంది.

ఒకవేళ పెరడు ఎవరికైనా అప్పగిం వెళదా మంటే సొంతమనుషుల్లా నమ్మకంగా చు కునే దెవరు? పాపం రోజువిడిచి రోజైనా టికి గుక్కెడు నీళ్ళు పోస్తారో లేదో కూడా మా నమే!

''ఇంటి దగ్గర నేనుండి మొక్కల రక్షణ చూసుకుంటాను నువ్వైనా నాలుగు ఊర తిరిగి నాలుగేసి రోజులుండి మన పిల్లల ముచ్చట తీర్చి రారాదూ!'' అంటే పసిపాపలా బిక్క మొహం పెట్టేసి ''మీరు వెంట లేకుండా నేనెక్కడికి వెళ్ళలేను బాబూ!'' అని ఖచ్చితంగా చెప్పేస్తుంది.

అయితే ఒక్కటి మాత్రం నిజం. ఇదొక పెద్ద సమస్యగా తనకెప్పుడూ కనిపించలేదు. తను ఆలోచించలేదు. ఏళ్ళ తరబడి ఇదే సమస్య పునరావృతమవుతున్నా పట్టించుకోలేదు. అలా ఆలోచించి వుంటే ఎప్పుడో ఒక పరిష్కార మార్గం కనిపించేదేమో. తనంటే ఉద్యోగం మూట భుజంమీద పెట్టుకొని ఊరూరా తిరిగాడు కాబట్టి జీవితం తనకెప్పుడూ కొత్తగానే వుంది. కానీ తన భార్య? సంసారమనే నాలుగు గోడల మధ్యా ఇంటిపని, వంటపని తప్ప మరో లోకం తెలియకుండా గడుపుతోంది. ఇప్పుడు తన భార్యవైపు నుండి ఆలోచించటం ద్వారా ఒక చిన్న సమస్య ఆమెకి జీవితం పట్ల ఎంత గాఢమైన నిర్లిప్తతని, అసంతృప్తిని కలిగించి ఉంటుందో అర్థమవుతుంది.

ఇప్పటికైనా తన కళ్ళు తెరుచుకున్నాయి. ఇక ముందైనా ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలి. ఇప్పటి నుండైనా తన భార్యకి కొత్త లోకాన్ని చూపాలి. ఎప్పటికప్పుడు కొత్తగా తలెత్తే పాత సమస్యకి ఒక కొత్త పరిష్కారం కనుక్కోవాలి. ఎలా?

ఆలోచిస్తూనే మాగన్నుగా నిద్రలోకి జారిపోయాడు రామచంద్రం.

రామచంద్రం దంపతులకు మొక్కలతో వున్న అనుబంధం ఈరోజు కొత్తగా ఏర్పడింది కాదు. పద్దెనిమిదేళ్ళ క్రితం అమలాపురం నుండి బదిలీ అయ్యి ఉద్యోగరీత్యా అన్నవరం వచ్చాడు. అనతికాలంలోనే తన

**ప్రేమ మతం**

ఎవరు ఇస్తున్నారో తెలియదు
ఎవరు తీసుకుంటున్నారో తెలియదు
కిమ్మనకుండా వున్నారు కాబట్టి
కిస్ అనుకోవచ్చు
చేజారిన స్మితం
మనసుకి మాత్రం మందస్మితం
ప్రేమించే వారిదంతా ఓ మతం
అదే చెబుతుంది ఎప్పుడూ గతం

-గీతా శ్రీనివాస్

కెంతో ఆప్తుడైన తన కొలీగ్ అన్నవరం ప్రక్కనున్న తునిలో తన సొంత ఇంటిని అమ్మేస్తుంటే ఆ ఇల్లు బాగా నచ్చి రామచంద్రం కొనటం జరిగింది. అలా ఆ ఊరితో బంధం ఏర్పడి ఆ దంపతులకి సహజంగా మొక్కలపైగల ప్రేమ సొంత ఇంటి ఆవరణలో మహావృక్షంలా పెరిగి శాశ్వత అనుబంధాన్ని పెనవేసింది.


ఉద్యోగరీత్యా ఏ ఊరికి బదిలీ అయినా ఎంతో ఓపికతో ఒక్కడూ రోజూ వెళ్ళివచ్చేవాడు. మరీ దూరప్రాంతమైతే అక్కడే ఉంటూ వారానికొకసారి లేదా మిగతా సెలవుదినాలలోనో ఇంటికొచ్చి వెళ్ళేవాడు. అలా తిరిగి తిరిగి బదిలీ మీద ఏడు సంవత్సరాల క్రితం తుని వచ్చాడు. ఇక్కడ కూడా తను అంకితభావంతో ఐదు సంవత్సరాలు పనిచేశాక మళ్ళీ రాజమండ్రికి బదిలీ అయ్యి వెళ్ళిపోతుంటే హెడ్‌మాస్టారి సహకారంతో స్కూలు విద్యార్థులంతా ఒక్కటై రామచంద్రం మేష్టారే తమకు కావాలంటూ ప్రభుత్వంతో పోట్లాడి బదిలీ ఆపించారు. అలా ఆయన సేవలకు ఒక విశిష్టమైన గుర్తింపులభించింది.

'ఏ ఉపాధ్యాయునికైనా అంతకుమించిన గౌరవం లభిస్తుందా!' అనుకుంటాడు రామచంద్రం అప్పుడప్పుడు.

సూర్యుడు పశ్చిమాన ఆరబోయటానికి ముద్దలు ముద్దలుగా సిందూర గంధం మోసుకెళుతుంటే మెలకువ వచ్చింది రామచంద్రంకి. నిద్రలేవగానే భార్య అందించిన పొగలు చిమ్మే టీ గ్లాసు అందుకుని మెల్లగా సిప్‌చేస్తూ పెరట్లోకి నడిచాడు.

అతని రాకతో పెరడుకి కొత్త చైతన్యమేదో వచ్చినట్టయ్యింది. గాలికి హుషారుగా తలలూపుతూ చెట్లన్నీ గౌరవవందనం చేశాయి. రామచంద్రం పెరడంతా తిరుగుతూ ఒక్కొక్క మొక్కని, చెట్టుని పలకరిస్తూ పరామర్శిస్తుంటే ప్రకృతి నిండుగా హసిస్తోంది.

పడకగది కిటికీ ప్రక్కనే వరుసగా యూకలిప్టస్ చెట్లు, బావి ప్రక్కనే అరటి చెట్లు, మరోప్రక్క బాదం చెట్టు మనసుకి ఆహ్లాదం కలిగిస్తే మరో ప్రక్కన దబ్బ, నిమ్మ, ఉసిరి, పనస, మామిడి



చెట్లు. వంటింటి ప్రక్కనే ఘుమఘుమలాడుతూ కరివేపచెట్టు. కోట ముఖద్వారం వద్ద పహారాకాస్తున్న రక్షకభటుల్లా సింహద్వారానికి అటూ ఇటూ నిటారుగా రెండు కొబ్బరిచెట్లు ఉన్న ఆ ఇంటిని చూస్తే ఎవరికైనా ఒక్కసారి ఆ ఇంట్లోకెళ్లి పెరడంతా తిరగగలిగితే బాగుణ్ణు కదా అన్న మక్కువ కలుగుతుంది.

మరోవైపు మంకెనలు, మందారాలు, మంతులు, బొండుమల్లె, విరజాజి, సన్నజాజి, గులాబీలు, కనకాంబరం అన్నీ ఒకచోట చేరి తోటంతా వింతపరిమళాలు వెదజల్లుతుంటాయి.

రామచంద్రం అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న అనుభవజ్ఞుడైన వైద్యుడిలా ప్రతి చెట్టును పరిశీలిస్తూ, పరామర్శిస్తూ సంతృప్తి నిండిన మనసుతో పెరడంతా తిరుగుతూ బావినీళ్ళతో వాటిని అభిషేకిస్తూ అందులోనే తాదాత్మ్యం అనుభవిస్తున్నాడు.

అరటి చెట్టుకి నీళ్ళుపోస్తుంటే కింద కొత్తపిలకలు కనిపించి అవి అచ్చం తన మనుమరాండ్రలా బోసిగా నవ్వినట్టై మనసు మరింత తేలికైంది. అప్పుడే చప్పున అతనికో ఆలోచన స్ఫురించింది. చల్లని మలయమారుతం వీచి దట్టమైన మేఘం కరిగి నిర్మలత్వాన్ని వర్షించినట్టయ్యింది. అంతవరకు అంతర్లీనంగా నలుగుతున్న ఒక సమస్యకు చక్కని పరిష్కార మార్గం లభించినట్టై తృప్తిగా తలపంకించాడు. ఇన్నాళ్ళూ ఈ ఆలోచన తనకెందుకు కలగలేదని కాసేపు నొచ్చుకుని భార్యని పిలిచి చెప్పాడు ఆనందంగా.

''శ్రీమహాలక్ష్మీ! ఈ వేసవి సెలవుల్లో మనం మన పిల్లలందరిళ్ళకి వెళుతున్నాం''

ఆ మాట ఆమె చెవులకు తీయగా వినిపించింది. మోము కలువపూవులా విచ్చుకుంది. మనసు పురివిప్పిన మయూరమై నర్తించింది. మధురమైన ఫలమేదో తిన్న అనుభూతి కలిగింది.

అంతలోనే మళ్ళీ ఏదో అనుమానం కలిగి భర్తను ప్రశ్నించింది-

''అలాగైతే ఈ పెరడు ఎవరికప్పగిస్తాం?''

''అదే ఆలోచించాను. ఒక అద్భుతమైన పరిష్కారం దొరికింది. నెలరోజులు మనం ఈ ఊరు విడిచి నాలుగు ఊర్లూ తిరిగి ఒక్కొక్క ఊరిలో ఒక్కొక్క వారం గడిపి వస్తాం''

అంటుంటే అతని స్వరం అతనికే కొత్తగా వినిపించింది.

''ఏమండీ! సరదాలని, షికారులని మనం ఊరు విడిచి వెళ్ళిపోతే ఈ సంతానాన్ని ఎవరు చూస్తారు?'' అడిగింది మహాలక్ష్మి తన రెండుచేతులు తోటచుట్టూ తిప్పుతూ.

''అదే చెబుతున్నానోయ్!'' అని భార్యకు ఎలా చెబితే అర్థమవుతుందని ఆలోచిస్తూ అన్నాడు-

''మనం ఈ ఊర్లో లేని నాలుగు వారాలూ మన పిల్లలు తమ కుటుంబంతో వచ్చి, ఈ ఇంట ఒక్కొక్కరు వారం రోజులపాటు గడిపి తోట సంరక్షణా బాధ్యత కూడా వహిస్తారు''

భర్త చెప్పిన దాంట్లో ఒక్కముక్క కూడా అర్థం కాక మహాలక్ష్మికి అంతా అయోమయంగా అనిపించింది. ఉలుకూ పలుకూ లేకుండా భర్త మొహంలోకి చూసింది. దాంతో రామచంద్రం ఫక్కున నవ్వి చెప్పాడు.

''మహాలక్ష్మీ! నీ మట్టిబుర్ర కాస్తంత ప్రక్కన బెట్టి, నా మంచి బుర్రతో శ్రద్ధగా ఆలకించు. మొదటి వారం మనం కృష్ణ ఇంటికి చేరుకుంటే రవి తన కుటుంబంతో వచ్చి ఈ ఇంట గడుపుతాడు. రెండవ వారం మనం సీత ఇంట గడిపితే అదే వారం కృష్ణ తన కుటుంబంతో వచ్చి రవిని పంపుతాడు. మూడవ వారం మనం రాజమండ్రిలో బయలుదేరి తిరుపతిలో వున్న రవి ఇంటికి చేరుకుంటే, అదే వారం శ్రీలత భర్తా పిల్లలతో వచ్చి ఒక వారం ఈ ఇంట గడిపి తిరిగి తన ఇంటికి చేరుకుంటుంది. నాలుగో వారం మనం శ్రీలత ఇంటికి చేరుకుంటే సీత తన కుటుంబంతో వచ్చి ఈ ఇంట గడుపుతుంది''

అని రామచంద్రం అంతా వివరంగా చెప్పి తను చెప్పింది భార్యకి సరిగ్గా అర్థమైందో లేదోనని అటు చూడబోతే మెత్తగా తన బుగ్గలనెవరో స్పృశించినట్టై కలవరపాటుగా ఉలిక్కిపడ్డాడు.

పూర్ణహర్షంతో ఆమె మనసు గాలిలో తేలిపోతుంటే మునివ్రేళ్ళ మీద పైకిలేచి పరవశంతో భర్త మొహాన్ని రెండు చేతులలోకి తీసుకుని, మొహమంతా ముద్దులతో నింపేసి రివ్వున ఇంట్లోకి పరుగు తీసింది మహాలక్ష్మి. మళ్లీ అదే వేగంతో పెరట్లోకొచ్చి భర్త చేతిలో పెన్ను, నాలుగు ఇన్‌లేండ్ కవర్లు పెట్టి చెప్పింది.

''ఉన్నఫళంగా పిల్లలందరికీ ఉత్తరాలు రాసెయ్యండి. అలాగే మన ప్రయాణమెప్పుడో, ఆ ముక్క కూడా నా చెవిన వేస్తే పిల్లలకిష్టమైన పిండివంటలు తయారుచేసి మన బట్టలు కూడా సర్దేసి సిద్ధంగా వుంటాను''

ఆ క్షణం భార్య మొహం చూస్తే అతనికి చెట్టున పండిన పనసపండులో తియ్యదనం గుర్తొచ్చి మధురంగా నవ్వుకున్నాడు.

రామచంద్రం తన ఆలోచన అర్థమయ్యేలా నలుగురికీ వివరంగా ఉత్తరాలు రాసి చివరలో ఇలా అన్నాడు- 'నా యీ ఆలోచనకు మన పెరడుతోట కారణమైతే కావచ్చు కానీ అంతకు మించి ముఖ్యంగా ఈ విధానం మన దైనందిన జీవితాలలో తగు మార్పుని తీసుకొచ్చి జీవన ప్రవాహంలో కొత్త అనుభవాలకు, అనుభూతులకు చోటిచ్చి ఎప్పటికీ ఒక మధురమైన జ్ఞాపకంగా మనలో మిగిలిపోవాలని అభిలషిస్తున్నాను.

నా ఆలోచన మీకు నచ్చిన పక్షంలో వెంటనే జవాబు రాస్తే మన ప్రయాణ కార్యక్రమాల్ని ఎప్పుడు ఎలా ప్రారంభించవచ్చో వెంటనే మీకు తెలియజేస్తాను' అని ముగించి పోస్టు చేశాడు.

ఆ మరుసటి వారమే అంత అద్భుతమైన ఆలోచన కలిగినందుకు తండ్రిని అభినందిస్తూ ఆ ఆలోచనకు వెంటనే కార్యరూపం ఇవ్వమంటూ గ్రీన్‌సిగ్నల్‌తో కూడిన నాలుగు ఉత్తరాలు రామచంద్రం ఇంటితలుపు తట్టాయి.



## వీరప్పన్ స్టయిల్!

బొద్దు మీసాల వాళ్లంతా వీరప్పన్‌లు అనుకుంటే ఎలాగండీ... ఉంటాడు విశాఖలో గల ఈ మంగపతి!

చాలా కాలంగా విశాఖపట్నంలో గల మేఘాలయా హోటల్లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న మంగపతి మీసాలతోపాటు మనిషి కూడా బొద్దుగా వుంటాడు. విశాఖలో తీసే కొన్ని సినిమాల్లో నటించాడు.

ఇటీవల కలకత్తాలో ఓ ఫైవ్‌స్టార్ హోటల్లో వీరప్పన్‌లా పెద్ద మీసాలు వారందర్నీ సర్వర్‌లుగా పెట్టి బ్రహ్మాండమయిన విందు ఏర్పాటు చేశారు. ఏమయినా తనకి కూడా 'మంచిరోజులు' వస్తాయని, అంతవరకూ విశాఖ వదలనని అంటాడు మంగపతి!

-దుర్గ